అమరజీవి – అనభేరి చందమామ పాట

రచన: కీ.శే. అనభేరి సరళాదేవి (1948)

సేకరణ & డిజిటలైజేషన్: డా. వెల్ముల కృష్ణారావు · Copyright © 2026

1 నరులార వినరండి చందమామ
నైజాము రాష్ట్రంబు చందమామ

2 పాలించుచున్నట్టి చందమామ
పరమరక్కసుడైన చందమామ

3 ఉస్మాను అలీఖాన్ చందమామ
దక్కనులొ నివసించి చందమామ

4 ప్రజలబెట్టిన బాధ చందమామ
పలికెద నొకసారి చందమామ

5 పాటించి వినరండి చందమామ
నాజీల చర్యలు చందమామ

6 పోలీసులను బెట్టి చందమామ
పొల్లుపొల్లుగజేసె చందమామ

7 రిజర్వులను బెట్టి చందమామ
అరెస్టు చేయించే చందమామ

8 సేనలను బెట్టియు చందమామ
చెండాడే మానవుల చందమామ

9 మిలిట్రీని బెట్టియు చందమామ
మితిమీరె వరములు చందమామ

10 మానవతుల జెరచి చందమామ
మందమతులైనారు చందమామ

11 పందరజాకార్లు చందమామ
రాజ్యంబు చెరచిరి చందమామ

12 ఇంక తెల్పెద మీకు చందమామ
ఆలకించుడి మీరు చందమామ

13–16 — మూలంలో లేవు

17 చెప్పెద వినరండి చందమామ
చిత్తగించుడి మీరు చందమామ

18 ప్రజలకష్టముచూచి చందమామ
పరమపుణ్యాత్ముడు చందమామ

19 ఏ.ప్రభాకరుండు చందమామ
పలికె అప్పుడు ఇట్లు చందమామ

20 ఇల్లు వాకిలి యేల చందమామ
ఇల్లాలు నాకేల చందమామ

21 పిల్లలు నాకేల చందమామ
ప్రియబాంధవులుఏల చందమామ

22 అన్నతమ్ముడు యేల చందమామ
కన్నతండ్రీ యేల చందమామ

23 మఖ్తయు నాకేల చందమామ
మరిభూమి నాకేల చందమామ

24 క్షత్రియ జాతిలో చందమామ
నే జనించితి నంచు చందమామ

25 ప్రజలకొరకై నేను చందమామ
పరగబుట్టితి నంచు చందమామ

26 వీర ప్రభాకరుడు చందమామ
హస్తకంకణము గట్ట చందమామ

27 సతి వెళ్ళవలదనే చందమామ
పతియు యిట్లు పలికె చందమామ

28 చదువలేద చాన చందమామ
ఖడ్గ తిక్కన గూర్చి చందమామ

29 కాంత ఎట్లు పలికె చందమామ
కాంతుడెట్లు చేసె చందమామ

30 ఖడ్గంబు నీకిదే చందమామ
కళ్యాణి చేకొమ్ము చందమామ

31 మట్టెలు, గాజులు చందమామ
మంగళాసూత్రము చందమామ

32 పసుపు కుంకుమనాకు చందమామ
పరగదెమ్మనెనపుడు చందమామ

33 నీరీతి గృహమందు చందమామ
నేనువుండగలను చందమామ

34 నీవు వెళ్ళమనె చందమామ
నిండుశౌర్యముతోడ చందమామ

35 వీరునకు నాతివై చందమామ
ఎట్లు జన్మించితివి చందమామ

36 ప్రాణేశ పిల్లలు చందమామ
పసిబాలులనె పణతి చందమామ

37 నీతిగల నాతివై చందమామ
నీవు యిట్లనియంటె చందమామ

38 ఘోర తెలంగాణ చందమామ
తెల్విలేని ప్రజలు చందమామ

39 ఎన్ని కష్టంబులను చందమామ
యిలజెందుచున్నరు చందమామ

40 అందులో వీరలు చందమామ
ఆదినాకని నుడివె చందమామ

41 మారు బల్కక సతి చందమామ
మరి యిట్లుతలపోసె చందమామ

42 కానున్న కర్మంబు చందమామ
కాకతీరున భువిలొ చందమామ

43 అనియిట్లు దుఖించి చందమామ
అతివ వూర్కున్నది చందమామ

44 అన్నఅనుజుడు కూడ చందమామ
వలదని నుడివిరి చందమామ

45 కన్నతండ్రికూడ చందమామ
వలదని నుడివెను చందమామ

46 వారి కవుడు యిట్లు చందమామ
వాదుగా బల్కెను చందమామ

47 జారత్వమునకయి చందమామ
చోరత్వమునకయి చందమామ

48 నే వెళ్ళుచుంటినా చందమామ
మీరేల వలదని చందమామ

49 నన్ను బల్కుట యిట్లు చందమామ
న్యాయంబు గాదనె చందమామ

50 ధీరత్వమునకయ్యి చందమామ
దేశసేవకునయ్యి చందమామ

51 నేవెళ్ళుచుండగా చందమామ
ఈరీతి అనతగదు చందమామ

52 అనుచు వారికి జెప్పె చందమామ
అతి హర్షముతోడ చందమామ

53 బాలకులు అప్పుడు చందమామ
ఈతీరు బలికిరి చందమామ

54 బాపూజి మీరిట్ల చందమామ
పయనమైతేయెట్లు చందమామ

55 మమ్మెవ్వరు జూతురు చందమామ
మాస్థితి యెట్లనిరి చందమామ

56 శిశువుల కప్పుడు చందమామ
చెప్పెనీరీతిగా చందమామ

57 చదువుచునుంటిరి చందమామ
సచ్చరిత్రలు మీరు చందమామ

58 — మూలంలో లేదు

59 బుద్ధునిచరితంబు చందమామ
చదువలేద మీరు చందమామ

60 వీరబాలలయ్యు చందమామ
వుండుడి మీరలు చందమామ

61 ధీరుని గర్భమున చందమామ
జన్మించి యున్నారు చందమామ

62 ధీరులయ్యి మీరు చందమామ
జగతి వర్ధిల్లండి చందమామ

63 ఈరీతి బల్కుట చందమామ
హితవుగాదని పలికె చందమామ

64 ప్రేమగల పెదతండ్రి చందమామ
ప్రియమైన పినతండ్రి చందమామ

65 వారలే కలరని చందమామ
వరనీతి బోధించె చందమామ

66 వెళ్ళె గృహమునుండి చందమామ
ధీరుడా క్షణమందె చందమామ

67 ప్రతిజ్ఞ నెరవేర్చ చందమామ
పయనమై వెళ్ళెను చందమామ

68 పదహారు మాసములు చందమామ
అజ్ఞాతవాసియై చందమామ

69 పగలు రాత్రి గడపె చందమామ
రాత్రి పగలు గడపె చందమామ

70 ప్రజలకు జ్ఞానంబు చందమామ
పరగదెల్పుచు వచ్చె చందమామ

71 రక్కసుని దాసులు చందమామ
లావు భయభ్రాంతులై చందమామ

72 ప్రభాకరుండుంటె చందమామ
మనప్రాణములు దక్కవని చందమామ

73 వెతకి వెతకి వాండ్లు చందమామ
వెర్రివారైనారు చందమామ

74 పరమకిరాతకుడు చందమామ
ప...(ఎడిట్)వాడు చందమామ

75 పార్టీల గలనని చందమామ
పరగ నటనాజేసి చందమామ

76 గురులింగడనెవాడు చందమామ
నైజాము గులాపు చందమామ

77 మిలటరి వారికి చందమామ
ఈరీతి చూపెను చందమామ

78 ప్రభాకరుండిదె చందమామ
పరగ ఇటువెళ్ళెనని చందమామ

79 మందాపురంబుకే చందమామ
మార్గంబు చూపించే చందమామ

80 ఆ వూరిలో ధీరుండు చందమామ
అన్నంబు దినుచుండ చందమామ

81 వచ్చె మిలటరియన చందమామ
వెంటనే లేచిరి చందమామ

82 ఒక్కదళమువారు చందమామ
మూడుచీలికలైరి చందమామ

83 దళనాయకుండపుడు చందమామ
ధైర్యంబు వహియించి చందమామ

84 మూడుగంటలవరకు చందమామ
ఘోర యుద్ధముజేసి చందమామ

85 వీరుండు అప్పుడు చందమామ
ఉగ్రంబు దెచ్చుకొని చందమామ

86 బాంబు విసిరివేయ చందమామ
మెండు రాతికి తగిలె చందమామ

87 హంతకులు అప్పుడు చందమామ
గుండ్లు గురిపించిరి చందమామ

88 పాపిష్ఠి ఆ గుండు చందమామ
పరమవీరుని అంటె చందమామ

89 వీరయోధుండంత చందమామ
వీరస్వర్గము జేరె చందమామ

90 శ్రీ సర్వజితు వత్సర చందమామ
ఫాల్గుణమాసంబు చందమామ

91 శుద్ధచవితి రోజు చందమామ
ఆదివారమునాడు చందమామ

92 అస్తమించినాడు చందమామ
అమరజీవైనాడు చందమామ

93 వీరుని మరణముకు చందమామ
మేఘుంబులుఱిమెను చందమామ

94 సూర్యచంద్రాదులు చందమామ
చిన్నబోయినారు చందమామ

95 నక్షత్రములు కొన్ని చందమామ
నేలపై రాలినవి చందమామ

96 ఆకాశ భూదేవి చందమామ
రెండు యేకమయ్యి చందమామ

97 కారుచీకటి జేసె చందమామ
కాంతిగల జగతిని చందమామ

98 చూడవెళ్ళిన వాండ్ల చందమామ
బూట్లచే గొట్టిరి చందమామ

99 వాండ్ల పైనబడి చందమామ
వస్తువలు లాగిరి చందమామ

100 ధీరుని శవముతో చందమామ
పదహారు శవములు చందమామ

101 పదిహేను శవములు చందమామ
పయి బట్టలులాగిరి చందమామ

102 వీరుని ఒంటిపై చందమామ
వస్త్రంబు ముట్టలే చందమామ

103 పెట్రోలుచేవారి చందమామ
ముఖముల మాడ్చిరి చందమామ

104 నైజాం బంట్రోతు చందమామ
నరరూప రాక్షసుడు చందమామ

105 తాలూకదారనే చందమామ
త్రాగుబోతుగాడ్డె చందమామ

106 ఇన్నిదినములనుండి చందమామ
మనకుదొర్కనివాడు చందమామ

107 మనచేతమృతిజెందె చందమామ
మనకేమిపర్వయని చందమామ

108 అనుచు అప్పుడు వాడు చందమామ
హంతకుల గూడియు చందమామ

109 నివాసముచేరిరి చందమామ
నిండు సంభ్రము పడుచు చందమామ

110 నైజాం నాజీలు చందమామ
నరరూప రాక్షసులు చందమామ

111 తెల్లవారకముందె చందమామ
మల్లి గట్టుకు చేరి చందమామ

112 పదహారు శవముల చందమామ
పరగ చితిని పేర్చి చందమామ

113 పదిబండ్ల కర్రలు చందమామ
పైనుండి వేసిరి చందమామ

114 పూర్తి భస్ముము జేసి చందమామ
పరమకిరాతులు చందమామ

115 కల్లు వేళాయెనని చందమామ
కరీంనగర్ జేరిరి చందమామ

116 ఆవూరి ప్రజలంత చందమామ
అతి దుఃఖముతోను చందమామ

117 ఇటువంటి వీరుని చందమామ
ఎన్నడు గనలేదు చందమామ

118 నరరూపమునగల చందమామ
నారాయణుండని చందమామ

119 ఎన్నడు ఎరుగము చందమామ
ఈ ఘోర వింతలు చందమామ

120 మానవుల మందరము చందమామ
మన ప్రభాకరునకు చందమామ

121 జగతియుండు వరకు చందమామ
జోహారులిత్తాము చందమామ

122 ప్రజలుబల్కిరి యిట్లు చందమామ
పరమ దుఃఖముతోను చందమామ

123 అంతలో నైజాము చందమామ
అతిఘోర కల్లోలములు చందమామ

124 మానవుల బాధలు చందమామ
మరిహెచ్చు ఆయెను చందమామ

125 అంతలో యూనియను చందమామ
ఆలకించెనపుడు చందమామ

126 బాపుజీ అడుగులు చందమామ
బాగుగా నడచేటి చందమామ

127 జహ్వారుడు శీఘ్రంబే చందమామ
శుభరోజు చూచియు చందమామ

128 రథమును నడిపించే చందమామ
నైజాము పైకిని చందమామ

129 వెంటనే ఉస్మాను చందమామ
వ్యసనంబు జెందెను చందమామ

130 సంప్రతింపులు అంటే చందమామ
సాగనివ్వకపోతి చందమామ

131 కాశీము రజ్వేడి చందమామ
కాలమెట్లాయెనని చందమామ

132 ఒక్క నిమిషంబులో చందమామ
యూనియన్లో చేరె చందమామ

133 జయము నీకు తండ్రి చందమామ
జయము భారతపుత్ర చందమామ

134 శతవత్సరంబులు చందమామ
ఆయువు నీకయ్య చందమామ

135 జహ్వారుడనీకు చందమామ
జగతియందుచాల చందమామ

136 మా హస్త అంజలులు చందమామ
మాతచే చేకొమ్ము చందమామ

137 ఈ పాట ఎవరైన చందమామ
విన్న ఖేదముగల్గు చందమామ

138 పురుషులు వింటేను చందమామ
పౌరుషంబుగల్గు చందమామ

139 అతివలు వింటెను చందమామ
అతిరోషముగల్గు చందమామ

140 పాడిన వారలకు చందమామ
పాట వినువారలకు చందమామ

141 పరమ దుఃఖముగల్గు చందమామ
పరమ వీరునిగూర్చి చందమామ

142 సూర్య చంద్రాదులు చందమామ
వున్నంత వరకు చందమామ

143 అగ్నియు జలములు చందమామ
వున్నంత వరకు చందమామ

144 వుర్మిలో ఈపాటవుండ చందమామ
దైవమును ప్రార్థింతు చందమామ

145 పండితు లెవరైన చందమామ
పరమజ్ఞానులైన చందమామ

146 తప్పులు వున్నను చందమామ
దయచేసి దిద్దుడు చందమామ

147 వాసి పోలంపల్లి చందమామ
వరశివుని కృపచేత చందమామ

148 సెలవయ్య నాకిక చందమామ
చెప్పితిని అంతయు చందమామ

149 ఈ చిన్ని పాటయు చందమామ
ఏ. సులోచన జెప్పె చందమామ

150 భాసిల్లె చరితము చందమామ
బాలికల వలనను చందమామ

— చందమామ పాట సమాప్తం —

సేకరణ & డిజిటలైజేషన్: డా. వెల్ముల కృష్ణారావు · Copyright © 2026
A product from
ONOMASTS℠ HERITAGE DIGITAL NEXUS
Connecting the dots ....